నేను, వీరయ్య ఎక్కిన బస్సు గాలిని చీల్చుకుంటూ ముందుకి సాగిపోతోంది...

చల్లటి గాలి రివ్వున వీస్తోంది...

వళ్ళంతా తెలియని మైకం ఆవరించుకుంది...

సంధ్య అలుముకుంది...

నా మదిలో ఆలోచన కెరటాలు ఎగిసి పడుతున్నాయి...

ప్రక్కనున్న వీరయ్య వైపోసారి ఓరగా చూశాను..

అతని మీసకట్టు... పందెపు పోటీలను గుర్తుచేస్తుంది..

పురుషుడు కాదా?

లిప్త పాటు అనుమానం..

ఛీ!ఛీ! అంతలోనే సమర్ధింపు!!!

మరెందుకు?

మరెందుకిలా జరిగింది?

ఆ మూడు వెన్నెల రాత్రులు నిర్జీవమయ్యాయి..

అతని భుజాలకు నాయెద తగిలేలా అనుకుని కూర్చున్నాను..

అతనిలో ఇసుమంత చలనంకూడా లేదు!

షాషా మొరటుమనిషి'' కసిగా అనుకున్నాను...

నామనస్సంతా ఆవేదన!

హృదయమంతా తెలియని బాధ...

తను అందంగా ఉండదా?

అలాంటి ప్రశ్న లేదు!

కాలేజీలో చదివేటప్పుడు ప్రతిరోజూ తనకి వచ్చే ప్రేమలేఖలే అందుకు ఉదాహరణ.

అతనికంటే తను ఎక్కువ చదివానని ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సా!!!

అలాంటిదే అయితే తన మెళ్ళో మూడు ముళ్ళు ఎందుకు వేస్తాడు...?

మరేమిటి..?

నేను డిగ్రీ పట్టా పుచ్చుకున్నాను...

పట్టపగ్గాల ఫ్యాషన్లు, సినిమా మోజులు, రోజుకో మోడల్ మేకప్‌లకి అలవాటైపోయాను..

ఇవన్నీ సాగినా చిన్నతనంలోనే నా మామయ్యతో నిశ్చయమైన పెళ్లిని మాత్రం ఎందుకు ఎదిరించలేక పోయానో తెలియదు.

మామయ్య చదువుకోకపోయినా ఆయనంటే నాకెంతో యిష్టం... మనిషి మొరటుగా ఉంటే ఏమి?

మనస్సు గొప్పది..

తను రాజీ పడింది..

"నీవు అందంగా ఉన్నావని ఒక్కసారన్నా పొగడడేంటి ఈ మొరటు మనిషి''..

ఆడదానికి భర్త పొగడడంకంటే ఆనందమేమి ఉంటుంది

అత్తవారింట అడుగుపెట్టినా ఆయనలో చలనమేమీలేదు!

రోజులు జరుగుతూనే ఉన్నాయి!

తమ మధ్య నిశ్శబ్దం పేరుకుంటూనే ఉంది..

ప్రతి ఉదయం పొలం వెళ్ళి చమటోడ్చి శ్రమించడం ఆయన దైనిక కార్యక్రమం

మధ్యాహ్నం పూట పాలేరు కారియర్‌లో భోజనం తీసుకెళ్తుంటాడు..

ఆరోజు..

నేను కారియర్ చేతితో పట్టుకొని పొలం గట్టున అలవోకగా నడవసాగాను.



# మొరటోడు నా మొగుడు...

ఎత్తు మడమల చెప్పులు మీద స్వారీ చేసిన నాకాళ్లకు పొలంగట్ల మీద నడిచిన నాకాళ్లకు పెద్దగా యిబ్బంది అన్పించలేదు..

నడుస్తూనే పరిసరాలను గమనించసాగాను.

ఆ దరిదాపుల్లో ఎవరూ కనపడలేదు..ఒక్క మామయ్య తప్ప...

నాలో చిలిపి ఊహలు..

మామయ్యని పరిశీలనగా చూసాను.

పంచె ఎగగట్టుకుని మట్టిని త్రొక్కడంలో నిమగ్నమై ఉన్నాడు! నారాకని గమనించలేదు..

ఒంటి మీద చొక్కాలేదు..

బలంగా,దృఢంగా కన్పిస్తున్న అతని ఛాతీకేసి చూస్తూ నిలబడిపోయాను. అతని బాహువులలో ఒక్క సారిగా ఒదిగి పోవాలనిపించింది

నాబుగ్గల్లో మలిచెప్పని ఆవిరి

దగ్గరిగా వెళ్లి అతని స్వేదాన్ని తుడవాలనిపించింది...

నాకోరికని అతి బలవంతంగా అణుచుకున్నాను...

''మామయ్యా! పాము పెద్దగా అరిచాను''..

అదే కాబోలు ..పెళ్ళి అయిన తర్వాత మామయ్యతో మాట్లాడిన మెట్ట మొదటి మాటలు..

మామయ్య ఉలిక్కిపడి నావైపోసారి చూసి మట్టిలో చూసి పెద్దగా నవ్వేడు..

"నేనొక ప్రక్క భయపడి ఛస్తుంటే ఈ మొరటు మనిషికి నవ్వెందుకొస్తుంది''

నాకు కోపం వచ్చింది ...అదే మాట అడిగాను.

ఐ.ఎస్.సుధాకర్

"పట్నం పిల్లా! పాముకాదు యిది బురద మట్ట'' చేతిలోకి తీసుకుని నాకు చూపిస్తూ చెప్పాడు...''నీ వెందుకొచ్చావు'' అడిగాడు.

"నీ కోసం భోజనం తెచ్చాను మామయ్య'' తియ్యగా చెప్పాను..

''పాలేరు ఏమయ్యాడు'' అంటూ బురదలోంచి బయటికి వచ్చి కాళ్ళూ చేతులు శుభ్రంగా కడుక్కొని చెట్టు నీడలో కూర్చున్నాడు..

నేను కూడా ఆయనకి ఎదురుగా వెళ్ళి కూర్చుని కారియర్ మూత తెరిచాను. గుప్పున బయటికి వచ్చింది రొయ్యల కూర వాసన..

''రొయ్యల కూరా''? 'అవును'

అతని వైపు ఓరగా చూస్తూ చెప్పాను..

మామయ్య కూడా నావైపు చూస్తున్నాడు.. ఆయన చూపులు నాగుండెల మీద ఉండే సరికి నా ఎద వైపు ఒక్కసారి చూసుకున్నాను...

నా పైట దాని స్థానాన్ని తప్పి నా గుండె లోతుల్ని బట్టబయలు చేస్తున్నాయి..

అయినా.. పైటని సర్దుకోకుండా యింకా కొంచెం ముందుకి వంగా.. నా గుండె లోతులు మామయ్యకి పూర్తిగా కనపడే విధంగా!

మామయ్య నన్ను నఖశిఖ పర్యంతం చూడసాగాడు..

అవేమీ పట్టించుకోనట్టు అన్నం వడ్డించ సాగాను..

ఎప్పుడెప్పుడా? అని మనసులో ఉన్నా బయటపడలేని అభిమానంకల ఆడదాన్ని కదా!

చుట్టూ పచ్చని పొలాలపై నుంచి వచ్చే పైరగాలి అలవోకగా తాకి తాకనట్లు స్పృశిస్తూ..అసలు మామయ్య రావడమే యిష్టం లేనట్లుగా వెళ్ళిపోసాగింది..గాలికి అంత అయిష్ట మెందుకో నాకు కొన్ని నిముషాల తర్వాత కాని అర్థం కాలేదు!

సినిమా యాక్టర్‌లాగా ముఖానికి రంగు పూసుకొని, మెడలో నగలు, నడుమున వడ్డానం పెట్టుకుని చేతిలో పొలగ్గాసుతో జాతరకు పంపే గంగిరెద్దులా శోభనం గదిలోకి వెళ్ళడం గుర్తుకొచ్చింది...

మరి యిప్పుడు?

మెడలో అతను కట్టిన మంగళసూత్రం తప్పితే ఎలాంటి అలంకారం లేకుండా సహజమైన అందంతో ఎంతో అందగా కన్పించి ఉంటాను..

ఆయన మనస్సులోని భావాలు నాకు చెప్పకపోయినా ఆయన చూసే చూపుల్ద్వారా చాలావరకు అర్థంచేసుకున్నాను...

నన్ను, నా శరీరాన్ని స్పృశిస్తున్న మామయ్య చూపులు. క్రమేణా కోరికను నింపుకుంటున్నాయి..

'ఇలారా' తల కొద్దిగా కదిలిస్తూ చెప్పాడు..మెల్లగా ఛాతీమీదకి జరిగాను.. బలమైన బాహువుల మధ్య నా నడుం బిగించుతూ ముక్కుని సున్నితంగా కొరికాడు..

చేతులు మెల్లమెల్లగా జీవం పోసుకుంటూ భుజం వంపు మీదనుండి జరగసాగాయి..

చుట్టూ గాభరాగా చూస్తూ..

'ఇక్కడేనా' అన్నాను..

అతడికేం వినిపించడం లేదు.

నానుదిట మీద చెమట, దంతాల మధ్య పెదవి, మామయ్య నగ్నమైన వీపు మీద నా వేళ్ళు.. నన్ను మరో లోకానికి నెట్టి వేశాయి..